
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20 జనగామ

బుధవారం 9, ఆగస్టు 2017

- గ్రామాలను దత్తత తీసుకున్న ప్రజాప్రతినిధులు
- సమావేశాల్లో ఆర్భాటంగా ప్రకటనలు
- రెండేళ్లు దాటినా కన్నెత్తి చూడని నేతలు
- నిధుల కేటాయింపు ఊసే లేదు
- అభివృద్ధి పనుల జాడే లేదు
- వేయి కళ్లతో ఎదురుచూస్తున్న ప్రజలు

ప్రజాప్రతినిధి	దత్తత తీసుకున్న గ్రామం
డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి	పెంబర్తి
విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు	బచ్చన్నపేట
ఎంపీ బూర నర్సయ్యగౌడ్	నారాయణపురం
ఎంపీ రాపోలు ఆనందభాస్కర్	ఏడునూతుల
ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి	ఎల్లంల
డాక్టర్ తాటికొండ రాజయ్య	చీటూరు, తిడుగు, తాటికొండ ఖిలాషాపూర్, గబ్బెట
ఎర్రబెల్లి దయాకర్‌రావు	సీతారాంపురం (దేవరుప్పుల)
గొంగిడి సునిత	సీతారాంపురం (గుండాల)



దత్తత.. ఉత్తదే!

ప్రచారం ఘనం.. పనులు శూన్యం

2

శ్రీమంతుడు సినిమాలో హీరో మహేశ్‌బాబు మాదిరిగా జిల్లాలో ప్రజాప్రతినిధులు కొన్ని గ్రామాలను ఎంతో ఆర్భాటంగా దత్తత తీసుకున్నారు. ఆయా గ్రామాల అభివృద్ధిపై అనేక హామీలు గుప్పించారు. ప్రత్యేక శ్రద్ధ పెడతామని, నిధులు కేటాయిస్తామని, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, నూరుశాతం మరుగుదొడ్లు నిర్మిస్తామని, డ్రెయినేజీలు, సీసీ రోడ్లు వేస్తామని, తరచుగా గ్రామాలను సందర్శిస్తూ ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ఇదంతా జరిగి సుమారు రెండేళ్లవుతోంది. కాని ఇంతవరకు వీరు ప్రత్యేక శ్రద్ధ పెట్టింది లేదు. ఒక్క రూపాయి కూడా కేటాయించింది లేదు. అభివృద్ధి మాట దేవుడెరుగు, ఒకరిద్దరు మినహా ఈ రెండేళ్లలో కనీసం ఆ గ్రామాన్ని సందర్శించిన దాఖలాలు కూడా లేవు. ఈ నేపథ్యంలో జిల్లాలోని దత్తత గ్రామాల దుస్థితిపై 'ఆంధ్రజ్యోతి' పరిశీలనాత్మక కథనం..

- జనగామ, ఆంధ్రజ్యోతి



ఎమ్మెల్యే రాజయ్య దత్తత తీసుకున్న చీటూరు గ్రామం



సంగెంలో జూనియర్ కళాశాల తరగతి గదులను ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి

రూ.1150 కోట్లతో..

టెక్స్‌టైల్ పార్కు నిర్మాణం

- లక్షా 13 వేల మందికి ఉద్యోగావకాశాలు
- ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి
- సంగెం ప్రభుత్వ కళాశాలలో అదనపు తరగతి గదుల ప్రారంభం

8



రవాణా శాఖలో నియామకాల ఊసేది?

సెంటర్ స్ప్రెడ్‌లో...

- 15 ఏళ్లుగా ఖాళీ పోస్టుల భర్తీపై దృష్టి సారించని ప్రభుత్వాలు
- 67 పోస్టుల్లో సగానికిపైగా ఖాళీ..
- పౌరసేవల్లో తీవ్ర జాప్యం



కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీదేవసేన

తల్లి పాలే శ్రేయస్కరం

- వాటిలో రోగ నిరోధక శక్తి ఎక్కువ
- లైంగిక వేధింపులను ఆపేందుకు త్వరలో 'సఖి' సెంటర్ ఏర్పాటు
- తల్లిపాల వారోత్సవాల్లో కలెక్టర్ శ్రీదేవసేన

వివరాలు : 20లో..

దత్తత.. ఉత్తదే!

ప్రచారం ఘనం.. పనులు శూన్యం

- గ్రామాలను దత్తత తీసుకున్న ప్రజాప్రతినిధులు
- సమావేశాల్లో ఆర్భాటంగా ప్రకటనలు
- రెండేళ్లు దాటినా కన్నెత్తి చూడని నేతలు
- నిధుల కేటాయింపు ఊసే లేదు
- అభివృద్ధి పనుల జాడే లేదు
- వేయి కళ్లతో ఎదురుచూస్తున్న ప్రజలు

జనగామ, ఆంధ్రజ్యోతి

రెండేళ్ల క్రితం పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు ఇతర ప్రజాప్రతినిధులు జిల్లాలో దత్తత తీసుకున్న పలు గ్రామాలు నేటికీ అభివృద్ధికి నోచుకోవడంలేదు. దత్తత సందర్భంగా చేసిన వాగ్దానాలు మరిచిపోయారు. జిల్లాలో 222 గ్రామపంచాయతీలు ఉండగా డిప్యూటీ సీఎం కడియం శ్రీహరితో పాటు ఈ ప్రాంత ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాలను దత్తత తీసుకున్నారు. నాటి నుంచి నేటి వరకు ఆయా గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించకపోవడంతో ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది ఆయా గ్రామాల పరిస్థితి.

బచ్చన్నపేటను శాసనమండలి విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, నారాయణపురం గ్రామాన్ని ఎంపీ బూర నర్సయ్యగౌడ్, తమ్మడపల్లిని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి దత్తత తీసుకున్నారు. దీంతో తమ గ్రామాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందుతాయని ఆయా గ్రామాల ప్రజలు ఆశించారు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి అభివృద్ధి పనులకు నోచుకోలేదు. విప్ స్వగ్రామమైన బచ్చన్నపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు ఇక్కడి విద్యార్థుల ఆకాంక్ష. ఎన్నో ఏళ్లుగా డిమాండ్ ఉన్నప్పటికీ నేటికీ మంజూరు కాలేదు. నాలుగు జిల్లాలను కలుపుతూ ఉన్న బచ్చన్నపేటలో బస్టాండ్ దుస్థితిని పట్టించుకునే వారు లేకుండా పోయారు. తమ్మడపల్లి, నారాయణపూర్‌లలో ఆదే దుస్థితి నెలకొని ఉంది. దత్తత తీసుకోవటం మినహా ఒక్క రూపాయి ప్రత్యేక నిధిగా కేటాయించి అభివృద్ధి చేసిన దాఖలాలు లేవు. నారాయణపూర్‌కు ఎంపీ నర్సయ్యగౌడ్ ఒక్క రోజు కూడా వచ్చిన సందర్భం లేదు.

డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి..

జనగామ మండలం పెంబర్తి గ్రామాన్ని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి దత్తత తీసుకున్నారు. దత్తత కార్యక్రమం ఆర్భాటంగా నిర్వహించి నెలకోసారి గ్రామాన్ని సందర్శించి అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. కాని ఇప్పటివరకు ఈ గ్రామానికి రాలేదు. పెంబర్తిని పర్యాటకపరంగా అభివృద్ధి చేస్తామని ప్రకటించినా ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదు.

ఎంపీ రాపోలు ఆనందభాస్కర్..

కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామాన్ని ఎంపీ రాపోలు ఆనందభాస్కర్ 2015 ఏప్రిల్‌లో దత్తత తీసుకున్నారు. గ్రామంలో రూ.12 లక్షలతో వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంటు గ్రామ పంచాయతీకి అందించారు. కానీ అది ఇంకా ప్రారంభానికి నోచుకోలేదు. డ్రెయినేజీలు, సీసీరోడ్లు, సోలార్ వీధిలైట్ల ఏర్పాటు, నిరక్షరాస్యత నిర్మూలన, లైబ్రరీ, అంగన్‌వాడి బిల్డింగ్, హెల్త్ సెంటర్, పాలసేకరణ కేంద్రం, ఇంటర్‌నెట్ సౌకర్యం, గ్రామ పంచాయతీ భవనం సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదు.

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి..

తన స్వగ్రామంగా ప్రకటించుకొన్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి దత్తత తీసుకున్న జనగామ మండలం ఎల్లంల గ్రామంలో సైతం అభివృద్ధి అంతంతా మాత్రంగానే ఉంది. రోడ్ల వెడల్పు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, తాగునీటి ఎద్దడి, పురాతన దేవాలయ అభివృద్ధి తదితర పనులకు ఇప్పటికీ మోక్షం లభించలేదు.

ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య..

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని జఫర్‌గఢ్ మండలం తిడుగు గ్రామాన్ని ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య దత్తత తీసుకొని రెండేళ్ల గడిచినా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. లింగాలఘణపురం మండలం చీటూరు గ్రామాన్ని కూడా దత్తత తీసుకున్నా గ్రామంలో తాగునీటి సమస్య ఇప్పటివరకు పరిష్కారం కాలేదు. పారిశుధ్యం పరిస్థితి అధ్వానంగా ఉంది. వాటితో పాటు ఖిలాషాపూర్, గట్టెట్ల గ్రామాలను సైతం దత్తత తీసుకున్నారు. సీసీ రోడ్లు కోసం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి మరిచారు. రెండేళ్లుగా ఏ గ్రామంలో కూడా పనులు చేపట్టిన దాఖలాలు లేవు.

స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తాటికొండను ఆయన ఉపముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే దత్తత తీసుకొని సుమారు రూ. 54 లక్షలతో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని నిర్మించారు. జీపీ సెక్టార్, జడ్పీ సెక్టార్, మండల సెక్టార్ నుంచి మంజూరైన రూ. 18 లక్ష 50 వేలతో సీసీ రోడ్లు నిర్మించారు. తాటికొండ క్రాస్-తాటికొండ, తాటికొండ-స్టేషన్‌ఘన్‌పూర్ హైవే వరకు బీటీ రెన్యూవల్ చేశారు. సుమారు రూ. 90 లక్షలతో తాటికొండ-జీబీ తండాకు కొత్తరోడ్డు నిర్మాణంతో పాటు బీటీ వేయించారు. కాని గ్రామాల్లో సీసీ రోడ్లు వేయలేదు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం జరగలేదు.



జనగామ మండలం పెంబర్తి వడ్డెర కాలనీలో డ్రెయినేజీలు లేక రోడ్లపై పారుతున్న మురుగునీరు

శిథిలావస్థలో ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయాల్సివుంది. చరిత్ర కారుడు సర్దార్ సర్వాయి పాపన్న పుట్టి పెరిగిన ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాల్సి ఉంది.

ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు..

దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామాన్ని పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు దత్తత తీసుకున్నారు. సీతారాంపురం నుంచి ధరవత్‌తండా పీడబ్ల్యూడీ రోడ్డు, పెద్ద మడూరు రోడ్డు, కామారెడ్డిగూడెం, దేవరుప్పులకు లింక్ రోడ్లు నిర్మించాల్సి ఉంది. వర్షం పడితే ఈ రోడ్లు పూర్తిగా చిత్తడిగా మారుతున్నాయి. గ్రామంలో సీసీరోడ్లు, మురికి కాలువలు నిర్మించాల్సి ఉంది.

మిషన్ భగీరథ పథకం పనులు నత్తనడకన నడుస్తున్నాయి. పైప్‌లైన్ పనులను అర్ధాంతరంగా వదిలేశారు.

ఎమ్మెల్యే గొంగిడి సునిత..

జనగామ జిల్లాలో ఉండి ఆలేరు నియోజకవర్గం పరిధిలో ఉన్న గుండాల మండలం సీతారాంపురం గ్రామాన్ని ఎమ్మెల్యే గొంగిడి సునిత దత్తత తీసుకున్నారు. ఇప్పటివరకు ఇక్కడ అభివృద్ధి జాడ కనిపించలేదు. మురుగునీరు రోడ్లపై పారుతోంది. దోమలతో ప్రజలు రోగాలబారిన పడుతున్నారు. ఇంకుడుగుంతలు, మరుగుదొడ్ల పనులు ప్రారంభిస్తే బిల్లులు రాక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. నిర్మాణాలు ఆగిపోయాయి.

నర్మెట మండలం గండిరామవరం గ్రామాన్ని జడ్పీ చైర్‌పర్సన్ గద్దల పద్మ దత్తత తీసుకొని అభివృద్ధి పనులు చేస్తున్నప్పటికీ గ్రామంలో ఇంకా అనేక సమస్యలు పరిష్కరించాల్సి ఉంది.

రఘునాథపల్లి మండలం మేకలగట్టు గ్రామాన్ని జడ్పీటీసీ బానోతు శారద దత్తత తీసుకొని కేవలం రెండు బోరుబావులను వేయించారు తప్ప మరెలాంటి పనులు చేపట్టలేదు. ఇక రఘునాథపల్లి మండలకేంద్రాన్ని ఎంపీపీ దాసరి అనిత దత్తత తీసుకొని కనీసం మండలపరిషత్ నిధులనుంచైనా ఇప్పటివరకు పైసా ఖర్చు చేయలేదు.



కొడకండ్ల మండలంలోని ఏడునూతులలో డ్రెయినేజీ వ్యవస్థలేక రోడ్డుపైన ప్రవహిస్తున్న మురుగునీరు



గుండాల మండలం సీతారాంపురంలో రోడ్లపై మురుగు నీరు పారుతున్న దృశ్యం



రఘునాథపల్లి మండలం మేకలగట్టులో డ్రెయినేజీలు లేక జనావాసాల మధ్య నిలిచిపోయిన మురుగు నీరు



జనగామ మండలం ఎల్లంల గ్రామంలో అపరిశుభ్రంగా ఉన్న మినీ వాటర్ ట్యాంక్

'విద్య, వైద్యమే కీలకం'

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: విద్యార్థుల భవిష్యత్, సమగ్ర అభివృద్ధి కోసం విద్య, వైద్య రంగాలు కీలకమని ఎంపీపీ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎంపీడీవో సమావేశ మందిరంలో హెచ్ఎంలు, ఆశా వర్కర్లు, డీఎంఎలకు డీవార్మింగ్ మాత్రలు, బోదకాలు నివారణ మందుల పంపిణీపై అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా ఉంటేనే విద్య, క్రీడా రంగాల్లో రాణించే అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదన్నారు. ఎంఈవో లక్ష్మయ్య, ఘన్‌పూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ జి.కరుణాకర్ మాట్లాడుతూ.. ఈనెల 10న 1 నుంచి 19 ఏళ్ల పిల్లలకు నులి పురుగుల నివారణ మాత్రలు, బోదకాలు నివారణ మాత్రలు పంపిణీ చేస్తారని అన్నారు.



ఘన్‌పూర్‌లో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది శిక్షణలో మాట్లాడుతున్న ఎంపీపీ జగన్‌మోహన్ రెడ్డి

17 నుంచి మీజిల్స్ రుబెల్లా వ్యాధి నివారణ ఇంజక్షన్ ఇచ్చే కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాలను ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు నల్ల రమణ, జమాల్, వెంకటేశ్వర్లు, కృష్ణ, కిషన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ కరాటే పోటీలకు కేజీబీవీ విద్యార్థులు

జఫర్‌గఢ్ : ఈ నెల 11 నుంచి 14 వరకు చెన్నైలో జరగనున్న అంతర్జాతీయ బాలికల కరాటే పోటీలకు మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రత్యేక అధికారి సీహెచ్.స్వప్న మాట్లాడుతూ ఈ పోటీలకు బి.రజని, ఎన్.సంధ్య, ఎస్.శైలజ, సిహెచ్.శ్రావణి, డి.రాజేశ్వరి, కె.జ్యోతిర్మయి ఎంపికయ్యారని అన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినులను అభినందించారు.



అంతర్జాతీయ కరాటే పోటీలకు ఎంపికైన కేజీబీవీ విద్యార్థినులు

నాటిన మొక్కలను కాపాడాలి

- డీసీపీ తేజావత్ వెంకన్న
- జిల్లాలో పలు ప్రాంతాల్లో హరితహారంలో భాగంగా మొక్కలు నాటిన పోలీసులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, అధికారులు

దేవరుప్పుల: గ్రామాల్లో నాటిన మొక్కలను చంటిపిల్లల్లా కాపాడాలని డీసీపీ తేజావత్ వెంకన్న అన్నారు. మంగళవారం మండలంలోని నీర్మాలలోని శ్మశానవాటిక, పాఠశాల, రాంరాజుపల్లి రోడ్డుపై ఆయనతో పాటు వర్ధన్నపేట ఏసీపీ దుర్గయ్య యాదవ్ కలిసి హరితహారం మొక్కలు నాటారు. ఈసందర్భంగా డీసీపీ మాట్లాడుతూ వర్షాలు కురవాలంటే మొక్కలే ఆధారమన్నారు.అందుకు ప్రభుత్వం చేపట్టే ఈ కార్యక్రమంలో ప్రతీ ఒక్కరు పాలుపంచుకొని మొక్కలు నాటుకుని వాటిని పోషించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాలకుర్తి సీఐ కరుణసాగర్‌రెడ్డి, దేవరుప్పుల ఎస్సై గడ్డం నరేందర్‌రెడ్డి, ఎంపీడీవో ఉమామహేశ్వర్, హెడ్మాస్టర్ శ్రీనివాస్‌రావు, ఎంపీటీసీ కాడబోయిన రేణుక, టీఆర్ఎస్ నాయకులు ఎడమ నర్సిరెడ్డి, నర్సింహులు, రామచంద్రు, మల్లారెడ్డి, సంజీవరెడ్డి, దయాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జనగామలో...

మానవాళి మనుగడకు దోహదపడే వృక్ష సంపద పెంపుదల సామాజిక బాధ్యతగా భావించి హరితహారంలో అన్నివర్గాలు భాగస్వాములు కావాలని సీఐ ముసికె శ్రీనివాస్ కోరారు. పట్టణంలోని 21వ వార్డు ఇందిరమ్మ కాలనీలో వార్డు కౌన్సిలర్ దేవరాయ ఎల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన హరితహారం కార్యక్రమంలో సీఐ పాల్గొని 1000 మొక్కలు నాటారు. కార్యక్రమంలో దోర్నాల సుదర్శన్, మల్లారెడ్డి, నాయిని సంతోష్, కార్తీక్, హన్మంతరావు, అఫ్‌జీర్, నరేందర్‌రెడ్డి, యాదవరెడ్డి పాల్గొన్నారు.



నీర్మాలలో మొక్కలు నాటుతున్న డీసీపీ తేజావత్ వెంకన్న



వెల్ది గ్రామంలో ఈత చెట్లను నాటుతున్న ఎంపీపీ అనిత, ఐబీ ఏఈ జయ తదితరులు

చిలుపూర్‌లో...

చిలుపూర్ : మొక్కల సంరక్షణకు అందరూ పాటుపడాలని ప్రధానోపాధ్యాయుడు రాంచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలకు ఉపాధ్యాయ బృందంతో కలిసి రాఖీలు కట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రవణ్‌కుమార్, హిమాద్రి, సత్తయ్య, శ్రీరాం, అంజయ్య, రాజమల్లు, శైలేందర్, శైలజ, పద్మజ, అరుణ, సమత తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో...

బచ్చన్నపేట: మండలంలోని కొడవటూరు గ్రామంలో ఐబీ ఈఈ శంకర్‌రావు, డీఈఈ రవీందర్‌రెడ్డిల ఆధ్వర్యంలో సర్పంచ్ గంగం సతీష్‌రెడ్డితో కలిసి చెరువు వద్ద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. చెరువు వద్ద రెండు ఎకరాలలో ప్లాంటేషన్ చేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి, రాజనర్సయ్య, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, గ్రామస్థులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి మండలంలో...

రఘునాథపల్లి రూరల్ : చెట్లతోనే మానవాళికి మనుగడ ఉంటుందని, అవి లేకపోతే మనం లేమని ఎంపీపీ దాసరి అనిత అన్నారు. మంగళవారం మండలంలోని వెల్ది గ్రామంలోని నాగుల చెరువు కట్ట కింది భాగంలో ఆమె ఐబీ ఏఈ జయతో కలిసి ఈత చెట్లను నాటారు. కార్యక్రమంలో వెల్ది సర్పంచ్ పెండ్లి మల్లారెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు దాసరి బుగ్గయ్య, భూక్య హుస్సేన్, కారోబార్ భిక్షపతి, రైతులు పాల్గొన్నారు.



జనగామ బాణపురంలో మొక్కలు నాటుతున్న సీఐ ముసికె శ్రీనివాస్

తహసీల్దార్ ఎదుట ఏడుగురి బైండోవర్

బచ్చన్నపేట: గుడుంబా ప్రభావిత వ్యక్తుల పునరావాస పథకంలో భాగంగా మండలంలోని ఏడుగురిని తహసీల్దార్ విజయభాస్కర్ ఎదుట బైండోవర్ చేసినట్టు జనగామ ఎక్సైజ్ ఎస్ఐ సుధీర్‌కుమార్ తెలిపారు. గతంలో గుడుంబా అమ్మి, మానేసిన వారిని గుర్తించి ప్రభుత్వం రూ.2 లక్షల విలువ చేసే యూనిట్‌లను ఉపాధి కోసం అందజేస్తోందని తెలిపారు. లబ్ధిదారులుగా ఎంపికైన వారు మూడు సంవత్సరాల పాటు సత్ప్రవర్తన కలిగి ఉంటామని లిఖితపూర్వక హామీ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన వారిలో దూలం పరశురాములు(బచ్చన్నపేట), ఎలికట్టె కిష్టవ్వ, మార్క సంతోష, గొల్లపల్లి పరశురాములు(పడమటికేశ్వాపూర్), సదా సిద్ధమ్మ(ఆలీంపూర్), బత్తిని వెంకటేశం(ఇటుకాలపల్లి), తాడూరి వెంకటమ్మ(పోచన్నపేట) ఉన్నారు.

అశ్వరావుపల్లిలో విష జ్వరంతో బాలుడి మృతి

రఘునాథపల్లి రూరల్ : మండలంలోని అశ్వరావుపల్లి గ్రామంలో విష జ్వరం బారిన పడి గూల్ల నరేష్(9) అనే బాలుడు మంగళవారం మృతి చెందాడు. బాలుడు వారం రోజుల క్రితం తీవ్ర అస్వస్థతకు గురికాగా జనగామ ఏరియా ఆస్పత్రిలో చేర్పించారు. మరునాడు అతడి పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. తీవ్ర జర్వరంతో బాధపడుతున్న నరేష్‌కు రోజు రోజుకు రక్తకణాల సంఖ్య తగ్గిపోవడంతో మంగళవారం మృతి చెందాడు. దోమ కాటుకు గురికావడంతో రక్తంలోని ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గిపోయిందని, దీంతో జ్వరం కాస్త ఇతర జబ్బులకు దారి తీసిందని వైద్యులు పేర్కొన్నట్లు గ్రామస్థులు తెలిపారు. బాలుడి తండ్రి నాలుగేళ్ల క్రితం మరణించగా తల్లి రజిత అన్నీ తానై సాకింది. కుమారుడు అనారోగ్యం బారిన పడి మృతి చెందగా, ఆ తల్లి రోదిస్తున్న తీరు గ్రామస్థులను కలిచివేసింది. గ్రామ పంచాయతీలో పారిశుధ్య చర్యలు లేకపోవడంతోనే దోమలు వ్యాప్తి చెంది ఇలా జరిగిందని గ్రామస్థులు వాపోతున్నారు.

రెవెన్యూ ఉద్యోగుల ఆందోళన విరమణ

జనగామ టౌన్: జనగామ ఆర్డీవోతోపాటు మరో ఇద్దరు రెవెన్యూ ఉద్యోగులపై కోర్టు ఆదేశాలతో పోలీసులు కేసులు నమోదు చేయడంపై నాలుగు రోజులుగా ఆందోళన సాగిస్తున్న రెవెన్యూ జాయింట్ యాక్షన్ కమిటీ మంగళవారం కలెక్టర్ శ్రీదేవసేనతో చర్చించింది. జనగామకు చెందిన మాజీ సైనికుడు గడ్డం నర్సింహ్మకు చెందిన భూమిని ఆక్రమించిన వారికి సహకరించి భూనష్టపరిహారం అందించారని అతడి భార్య గడ్డం కవిత జనగామ కోర్టులో ప్రైవేటు కేసు దాఖలు చేశారు. కాగా, కేసు నమోదు చేసి విచారణ జరపాలని జనగామ పోలీసులకు కోర్టు ద్వారా ఆదేశాలు అందాయి. జనగామ ఆర్డీవో ఎ.వెంకట్‌రెడ్డి, అప్పటి తహసీల్దార్, ప్రస్తుత హుజురాబాద్ ఆర్డీవో బి.చెన్నయ్య, యశంతపూర్ వీఆర్వో నర్సమ్మ, మాజీ కౌన్సిలర్ పులి స్వామి, ఆయన అక్క పులి విజయలపై కేసులు నమోదయ్యాయి. కోర్టు ఆదేశాలు వక్రీకరించి రెవెన్యూ ఉద్యోగులపై పోలీసులు అక్రమంగా అత్యుత్సాహంతో కేసులు నమోదు చేశారని ఈ నెల 5న రెవెన్యూ ఉద్యోగులు జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి విధులు బహిష్కరించి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఆందోళనలు సాగిస్తామని ప్రకటించారు. ఇదే క్రమంలో రెవెన్యూ జేఏసీ నాయకులు మంగళవారం కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కలెక్టర్‌తో దాదాపు రెండు గంటల పాటు చర్చలు జరిపారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు చేపడతామని కలెక్టర్ హామీ ఇవ్వడంతో ఆందోళనలు విరమించినట్లు రెవెన్యూ జేఏసీ నాయకులు తెలిపారు.



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

మహిళలు ఆత్మన్యూనతా భావాన్ని విడనాడాలి

డీఎంహెచ్‌వో అన్నప్రసన్న కుమారి



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో అన్నప్రసన్నకుమారి

జనగామ ఎడ్యుకేషన్: మహిళలు ఆత్మన్యూనతా భావానికి లోను కావొద్దని, పిల్లలకు కౌమార దశలోనే సరైన పోషక పదార్థాలు అందించాలని డీఎంహెచ్‌వో అన్నప్రసన్న కుమారి అన్నారు. జిల్లా కేంద్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లకు, తల్లులకు నిర్వహించిన తల్లి సంస్కృతి అవగాహన సదస్సులో పాల్గొని ఆమె మాట్లాడారు. కొందరు మహిళల్లో జన్యుపరంగా వచ్చే లోపాలను చూసుకుని నిరాశపడొద్దన్నారు. మగపిల్లల కంటే ఆడపిల్లలకే న్యూట్రిషన్ ఫుడ్ ఇవ్వాలన్నారు. ఎదిగిన ఆడ పిల్లల డ్రెస్‌కోడ్ బాగుండే విధంగా చూసుకోవాలని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. తల్లులు జన్మించే బిడ్డకు ఎలాంటి హానికరం కాకుండా వదులుగా ఉండే దుస్తులు వేసుకోవాలన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డకు పాలు పట్టించినట్లయితే రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. బిడ్డ జన్మించిన వెంటనే పాలు పడితే మాతృ మరణాలు తగ్గుతాయన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, తల్లులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రభుత్వం

టీడీపీ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకుని టీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తే ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొండం మధుసూదన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం స్టేషన్ ఘన్‌పూర్‌లో పార్టీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం మండలాధ్యక్షుడు చింత భరత్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులకు పంట రుణాలు లభించక వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి అప్పుల పాలవుతున్నారన్నారు. పంట రుణాలు ఇప్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కొత్త ప్రాజెక్టులు పూర్తి చేయడమేమోగాని పాత ప్రాజెక్టుల ప్రగతి పట్టడం లేదన్నారు. దేవాదుల ప్రాజెక్టు కింద కాలువల అతీగతీ లేదన్నారు. పేరుకే మిషన్ భగీరథ పథకమని దీంతో ప్రజలకు భారమే తప్ప ఫలితం లేదన్నారు. ప్యూరిఫైడ్ వాటర్ లభించడం కష్టమన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించవలసిన అవసరం ఉందన్నారు. ఐక్యంగా కష్టపడదామని, వచ్చే ఏడాది జరిగే స్థానిక ఎన్నికల్లో టీడీపీ జెండా ఎగుర వేద్దామన్నారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గట్టు ప్రసాద్‌బాబు, నాయకులు చింత భరత్, బైరపాక ప్రభాకర్, చొల్లేటి కృష్ణారెడ్డి, ధర్మారెడ్డి, ఎం. శ్రీనివాస్, గాదె రవి తదితరులు పాల్గొన్నారు.



స్టేషన్ ఘన్‌పూర్‌లో మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

'వామపక్షాలపై సీఎం వ్యాఖ్యలు గర్హనీయం'

జనగామ టౌన్: వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాలపై సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాకేంద్రంలో నిరసనలు చేపట్టారు. పట్టణంలోని నెహ్రూ పార్క్-చౌరస్తా వద్ద రాస్తారోకో చేసి సీఎం వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేశారు. ఆందోళన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొట్ల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. వినాశకర పాలనతో ప్రజాదరణ కోల్పోతున్న సీఎం మతిభ్రమించి వామపక్షాలపై విమర్శలు చేస్తున్నాడన్నారు. సీఎం వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో జోగు ప్రకాష్, ఎ.కనకారెడ్డి, బూడిద గోపి, సత్యనారాయణ, కనకారెడ్డి, శంకర్, సిద్దయ్య పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు చేపడుతాం



సీహెచ్. విద్యాసాగర్, ఐబీ ఏఈ, దేవరుప్పుల

ప్ర: మొదటి విడతలో ఎన్ని గ్రామాలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరయ్యాయి?

జ: మండలంలో డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మొదటి విడతలో దేవరుప్పులకు 49, గొల్లపల్లికి 24, చిన్నమడూరుకు 34, ధరావత్ తండాకు 20 మంజూరయ్యాయి.

ప్ర: మంజూరైన ఇళ్ల నిర్మాణం ఎప్పుడు ప్రారంభిస్తారు?

జ: కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు ఉన్నాయి. మరికొన్ని గ్రామాల్లో ప్రజలు ఇచ్చేందుకు ముందుకొచ్చారు. టెండర్ ప్రక్రియ పూర్తయింది. వాటికి మార్కింగ్ చేస్తున్నాం. త్వరలో పనులు ప్రారంభిస్తాం.

- దేవరుప్పుల

బస్టాండ్‌ను బాగు చేసేదెప్పుడు..

● చినుకు పడితే చిత్తడవుతున్న రఘునాథపల్లి బస్‌స్టేషన్ ● ఈ బురద బాధ ఇంకెన్నాళ్లంటున్న ప్రయాణికులు





బురద పొలాన్ని తలపిస్తున్న బస్టాండ్ ఆవరణ

రఘునాథపల్లి: ప్రతీరోజు వందలాది బస్సులు, వేలాది మంది ప్రయాణీకులు వచ్చి వెళ్లే రఘునాథపల్లి బస్‌స్టేషన్ ప్రాంగణం వర్షం పడిందంటే బురదమయమవుతుంది. మంగళవారం ఉదయం కురిసిన వర్షంతో బస్‌స్టేషన్ ప్రాంగణంలోని గుంతలు పూర్తిగా వర్షంనీటితో నిండిపోవడంతో ప్రాంగణం కాస్త పొలంగా మారింది. వర్షం పడిదంటే బస్‌స్టేషన్ ఆవరణ పూర్తిగా బురదమయం కావడంతో బస్సులు ఎక్కడానికి ప్రయాణీకులు నానాతంటాలు పడుతున్నారు. బురదతో కూడిన బస్‌స్టేషన్ ఎప్పుడు బాగుపడుతుందోనని ప్రయాణికులు వెయ్యికళ్లతో ఎదురుచూస్తున్నారు. త్వరగా సీసీ వేసి ఈ తిప్పలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

'సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలి'

రఘునాథపల్లి: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి శాగకైలాసం అన్నారు. మండలకేంద్రంలో మంగళవారం జరిగిన సంఘం సమావేశానికి మండల శాఖ అధ్యక్షుడు భద్రునాయక్ అధ్యక్షత వహించగా శాగ కైలాసం హాజరై మాట్లాడారు. ప్రైవేటు పాఠశాలల్లో ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు 25 శాతం సీట్లు, ఉచిత విద్యను అమలు పరచలాని, కాంట్రిబ్యూటరీపెన్షన్‌విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు పీజీ కోర్సు ఆన్‌డ్యూటీలో చేయకుండా అడ్డుగా నిలుస్తున్న మెమో 26559ని తొలగించాలని డిమాండ్ చేస్తే 21న జరిగే డీఎస్ఈ ముట్టడి కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి మోహన్ రావు, నక్కరాంచందర్, భాస్కర్, జంపయ్య, టేకులపల్లి సమ్మయ్య, గోపినాథ్ పాల్గొన్నారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి'

తరిగొప్పుల: ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వంశీకృష్ణకు ఉపాధ్యాయ సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి కొయ్యడ శ్రీరాములు మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని ఉద్యోగసంఘాలు గగ్గోలు పెడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు మండల రాకేష్‌కుమార్, వరానుక సంపత్, భైరి అశోక్, రవికిరణ్, కార్తీక్, రమేష్, గణేష్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణస్వామి, వీఆర్వో అంజయ్య తదితరులున్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నర్మెట: మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నేడు మధ్యాహ్నం 12.00 గంటలకు ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సత్యాంజనేయప్రసాద్ తెలిపారు. ప్రజాసమస్యలను పరిష్కరించాడానికై నిర్వహించే సమావేశంలో నర్మెట, తరిగొప్పుల మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పక హాజరు కావాలన్నారు.

సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించాలి

గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కుమార్‌గౌడ్

రఘునాథపల్లి: బహుజనుల రాజ్యాధికారం కోసం 350 సంవత్సరాల క్రితమే అలుపెరుగని పోరాటం చేసిన సర్దార్ పాపన్న జయంతి ఉత్సవాలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన గౌడసంఘం ముఖ్యకార్యకర్తల సమావేశానికి మండల అధ్యక్షుడు గైని శ్రీనివాస్ అధ్యక్షత వహించగా కుమార్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 18న జరిగే సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాల్సిన బాధ్యత గౌడసంఘంకార్యకర్తలపై ఉందని, పాపన్న జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, ట్యాంక్‌బండ్‌పై పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 18న ఖిలా షాపురం కోట ఆవరణలో జరిగే పాపన్న జయంతి ఉత్సవాలకు అందరూ హాజరై జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో బి.కుమార్, వెంకటేశ్వర్లు, యాకస్వామి, రవి గౌడ్, శ్రీనివాస్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

'నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలి'



జఫర్‌గడ్‌లో మాట్లాడుతున్న వైద్యాధికారి రవికిరణ్

జఫర్‌గడ్: 1 నుంచి 19 ఏళ్ల లోపు ఉన్న పిల్లలు నులి పురుగుల మాత్రలు వేసుకోవాలని జఫర్‌గడ్ పీహెచ్‌సీ ప్రధాన వైద్యాధికారి సీహెచ్.రవికరణ్ సూచించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లకు పీహెచ్‌సీ ఆవరణలో మంగళవారం జరిగిన నట్టలనివారణ మందుల పంపిణీ కార్యక్రమం అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 10 నుంచి జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సదస్సులో ఆయూష్ వైద్యాధికారి జి.ఉషారాణి, హెచ్‌వో రాజమ్మ, పీహెచ్‌డబ్ల్యూ కాంతకుమారి, ఏపీఆర్‌వో శ్రీదేవి, హెచ్‌వి సదాలక్ష్మి, ఇన్‌చార్జి హెచ్‌ఎం వి.వి.ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌ఎంలకు శిక్షణ

కొడకండ్ల: 10న నిర్వహించే నులిపురుగుల, ఫైలేరియా నివారణకు గానూ ప్రభుత్వం ఉచితంగా అందించే టాబ్లెట్లు మండలంలో పంపిణీ చేసే కార్యక్రమానికి గానూ ఏఎన్‌ఎంలకు, ఆశా వర్కర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు వైద్యాధికారి డాక్టర్ కుడికాలు భాస్కర్ తెలియజేశారు. మండలకేంద్రంలోని పీహెచ్‌సీలో నిర్వహించిన శిక్షణకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రేపు మండలంలో ఉన్న 5042 మంది 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు ఆల్బెండజోల్ 400 ఎంజీ టాబ్లెట్లనూ, అదేరోజున మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ప్రోగ్రాంలో భాగంగా ఫైలేరియా వ్యాధి నివారణకు గానూ మండలంలోని 28020 మందికి డీఈసీ టాబ్లెట్లు పంపిణీ చేయటం లక్ష్యమన్నారు.

ఘనంగా సీత్ల పండుగ

పంతులు, హన్మ తండాల్లో జరుపుకున్న గిరిజనులు



సీత్ల ఉత్సవాల్లో భాగంగా పశువులకు దాటుడు తీస్తున్న గిరిజనులు

తరిగొప్పుల: మండలంలోని కొండాపూర్ గ్రామశివారు పంతులు తండ, హన్మతండాలలో సీత్ల(దాటుడు)పండుగ ఘనంగా నిర్వహించారు. మంగళవారం తండాలల్లో నిర్వహించిన సీత్లఉత్సవాల్లో భాగంగా అమ్మవారు సీత్ల భవానికి మేకపోతును బలిచ్చి న తండావాసులు దాని పే గును రోడ్డుకు అడ్డంగా పరిచి వారి పశువులను దానిపై నుంచి దాటించారు. ఈ సందర్భంగా తండాపెద్దలు మాట్లాడుతూ ప్రతీసంవత్సరం తీజ్ పండగకు వారంరోజుల ముందు ఆనవాయితీగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు. ఈ పండుగ జరపడం వల్ల తండాలో పశువులకు ఎలాంటి రోగాలు రావన్నారు. పశుసంపద వృద్ధి కోసమే ఈ పండుగ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో తండావాసులు తిరుపతి, భిక్షపతి, పంతులు, రమేష్, నానునాయక్ తదితరులు పాల్గొన్నారు.

మీజిల్ రుబెల్లాపై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వస్తున్న వైద్యులు, సామాజిక ఆరోగ్య అధికారి మిరాజ్‌ఉర్ రహమాన్

జనగామ టౌన్: మీజిల్స్ రూబెల్లా టీకాల కార్యక్రమంలో ప్రజల అవగాహన కోసం వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మంగళవారం విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. రైల్వేస్టేషన్ నుంచి చౌరస్తా వరకు జరిగిన ర్యాలీలో సామాజిక ఆరోగ్య అధికారి మిరాజ్‌ఉర్ రహమాన్ పాల్గొని మీజిల్ రూబెల్లా బ్రోచర్లతో అవగాహన కల్పించారు. ర్యాలీలో ఉపాధ్యాయులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



జనగామజిల్లా పూల వ్యాపారుల జిల్లా కమిటీ సభ్యులు

పూల వ్యాపారుల జిల్లాకమిటీ ఎన్నిక

జనగామ టౌన్: జనగామ జిల్లా పూల వ్యాపారుల సంఘం నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా పిట్టల రాజేష్, ఉపాధ్యక్షుడిగా బీరయ్య, కార్యదర్శిగా పుల్లిగిల్ల చందర్, సహాయకార్యదర్శిగా ఖుర్బాన్, మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలిగా శ్రీదేవి ఎన్నికయ్యారు.

'పొన్నం దీక్షను భగ్నం చేయడం అప్రజాస్వామికం

చిలుపూర్: కరీంనగర్ జిల్లాకేంద్రంలో ప్రభుత్వం మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రజాస్వామ్య పద్ధతిలో ఆమరణనిరాహారదీక్ష చేస్తున్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ దీక్షను పోలీసులు భగ్నం చేయడం అప్రజాస్వామికమని స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఇన్‌చార్జి గడ్డమీది సురేష్, పుట్ట కిరణ్ రెడ్డి విమర్శించారు. పొన్నంప్రభాకర్‌ను పోలీసుల సహాయంతో బలవంతంగా దీక్ష భగ్నం చేయించడం ప్రభుత్వ చేతగాని తనానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పుట్ట రవీందర్‌రెడ్డి, తాళ్ళపల్లి ప్రవీణ్‌కుమార్, సాదం విష్ణువర్ధన్, రాజేందర్, జక్కుల రాజయ్య, వడ్లకొండ రాజయ్య, ఎర్రబెల్లి ఆనందం, వెంకటస్వామి, యాదవరెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

గొర్రెలను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు



డాక్టర్ సతీష్,
పశువైద్యాధికారి, పాలకుర్తి

ప్ర: సబ్సిడీ గొర్రెలు విక్రయిస్తే ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

జ: ప్రభుత్వం లబ్ధిదారులకు పంపిణీ చేసిన గొర్రెలను ఎవరైన విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

ప్ర: గొర్రెలు పంపిణీని కోసం మండలంలోని అన్ని గ్రామాలున్నాయా?

జ: అన్ని గ్రామాలను ఎంపిక చేశాం. మొదటి విడతలో తీగారం, కొండాపురం, వావిలాల గ్రామాలను ఎంపిక చేశాం. డీడీలు చెల్లించాలని చెప్పాం. కలెక్టర్ పేరు మీద రూ. 31.250 డీడీ తీయాలి.

ప్ర: ప్రస్తుత సీజన్‌లో రైతులకు ఏయే విత్తనాలను సబ్సిడీపై ఇస్తారు?

జ: స్టైల్లో రకం గడ్డివిత్తనాలను రూ. 35 నగదు చెల్లిస్తే 2 కిలోల బ్యాగు ఇస్తారు.

- పాలకుర్తి

వెడల్పు వెతలు

● రోడ్డు విస్తరణతో విధ్వంసం తగదంటున్న ఘన్‌పూర్ వాసులు ● 100 ఫీట్లు వద్దు 70 అడుగులు చాలంటున్న జనం


వెడల్పు చేసేది ఈ రోడ్డునే..


రోడ్డు వెడల్పులో తొలగించనున్న దుకాణాలు, భవనాలు

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: ఘన్‌పూర్‌లో రోడ్డువెడల్పు ప్రజలకు శాపంగా మారింది. ఇప్పటికే జాతీయరహదారి వెడల్పులో ఎంతో కోల్పోయిన జనంపై మరో దెబ్బ పడబోతోంది. గాంధీచౌరస్తా నుంచి రైల్వే గేటు వరకు ఉన్న రోడ్డులో త్వరలో రోడ్డువెడల్పు చేయనున్నారు. ఇది ఆర్‌అండ్‌బీ రోడ్డు కావడంతో సిబ్బంది పనులకు సిద్ధమవుతున్నారు. సుమారు రెండు ఫర్లాంగుల దూరం ఉన్న ఈ రోడ్డును వెడల్పు చేయనున్నారు. అయితే వెడల్పు ఎంత ఉండాలనే విషయంలో ఇంతవరకు స్పష్టత రాలేదు. గతంలోనే ఎమ్మెల్యే టి.రాజయ్య, సర్పంచ్ ప్రతాప్ సమక్షంలో ఆర్ అండ్‌బీ ఏఈ రోడ్డు వెడల్పు బాధితులతో సమావేశం నిర్వహించారు. రోడ్డు మధ్య నుంచి ఇరువైపులా 30 ఫీట్లు ఉంటే బాగుంటుందని అందరూ ఏకాభిప్రాయం వ్యక్తం చేసి సర్పంచ్‌కు అందించారు. ఇప్పుడు అధికారులు 50 అడుగులకు ఇరువైపులా ఉన్న ఇళ్లకు మార్కింగ్ ఇచ్చారు.

దీంతో ఇళ్లను కోల్పోతున్న వారి గుండెల్లో రైళ్లు పరుగెత్తుతున్నాయి. రోడ్డు వెడల్పు 60 ఫీట్లు ఉంటే ఎవరికీ నష్టం లేదు, 70ఫీట్లు పెడితే కొద్ది మందికి నష్టం జరుగుతుంది, ఇక అంతకంటే ఎక్కువైతే మాత్రం అనేక మంది సర్వస్వం కోల్పోవలసి వస్తోందని వాపోతున్నారు. దాదాపు అందరూ రోడ్డున పడక తప్పదంటున్నారు. ఈ విషయంలో బాధితులకు న్యాయం చేయడానికి ఎమ్మెల్యే రాజయ్య కృషి చేయాలని వేడుకుంటున్నారు.

ఆర్ అండ్ బీ పైసా ఇవ్వదట..

జాతీయ రహదారి వెంట ఇళ్లు, స్థలాలు కోల్పోయిన వారికి ప్రభుత్వం ఎంతో కొంత నష్ట పరిహారం చెల్లించింది. మార్కెట్ రేటు రాకున్నా కొంత వెసులుబాటు లభించిందని జనం సంతృప్తిపడ్డారు. ఇప్పుడు స్టేషన్ రోడ్డు వెడల్పు చేస్తున్న ఆర్ అండ్‌బీ శాఖ మాత్రం ఎవరికీ పైసా పరిహారం ఇచ్చేది లేదని తెగేసి చెబుతుంది. వందలాది మందిని ఇబ్బంది పెట్టే అభివృద్ధి ఎవరి కోసమని ప్రజలు నాయకులను, అధికారులను ప్రశ్నిస్తున్నారు.

ఇల్లు పోతే ఎలా బతకాలి

- శాంతమ్మ, బాధితురాలు



రోడ్డు వెడల్పు 100 ఫీట్లు పెడితే ఇల్లు మొత్తం పోతుంది. ఒక గది మాత్రమే మిగులుతుంది. కుటుంబం అంతా రోడ్డున పడాల్సిందే. దయచేసి రోడ్డువెడల్పు తగ్గించాలి.

35 ఫీట్లు మించొద్దు

- వెంకటస్వామి, వార్డు సభ్యుడు



ఆర్ అండ్ బీ కేవలం నిబంధనల ప్రకారం చేయడమే కాదు. ప్రజల సాధక బాధకాలను గుర్తించాలి. 35 ఫీట్లు మధ్య నుంచి పెడితే కొంత నయం. లేకపోతే అంతా నష్టపోవాల్సిందే.

వీధిన పడేయొద్దు

- సారంగపాణి, ఫుట్‌వేర్ షాపు



రోడ్డు వెడల్పు ఏ మోగాని సర్వం కోల్పోయి ఉపాధి పోయేలా ఉంది. చిన్న చెప్పులషాపు పెట్టుకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నా. 100 ఫీట్లు రోడ్డు వెడల్పు చేస్తే కుటుంబం వీధిన పడాల్సిందే. అధికారులు జర ఆలోచిస్తే బాగుంటుంది.

'యువత మత్తుకు దూరంగా ఉండాలి'


విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎక్సైజ్ ఎస్సై

జఫర్‌గడ్: యువత మత్తు పానీయాలకు ఎప్పుడూ దూరంగా ఉండాలని పాలకుర్తి ఎక్సైజ్ ఎస్సై ఎన్.పద్మ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాలపై మంగళవారం జరిగిన అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇంటర్ దశలోనే యువత అసలు ప్రయాణం మొదలవుతుందన్నారు. ఈ దశలో జీవితాన్ని ఎలా మలుచుకుంటే ఆ దారిలోనే వెళ్ళాల్సి వస్తుందన్నారు. యువత ఎప్పుడు కానీ మత్తు, మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ లాంటి అలవాట్లకు సాధ్యమైనంత దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాలప్రిన్సిపాల్ ఆంజనేయులు, అధ్యాపక బృందం, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

'సీపీఎస్ అంతం - ఉద్యోగసంఘాల పంతం'

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: ఉద్యోగులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్న సీపీఎస్ విధానం రద్దు కోసం సీపీఎస్ అంతం, సంఘాల పంతం నినాదంతో ఐక్యపోరాటానికి సిద్ధం కావాలని ఉపాధ్యాయసంఘాల పోరాట కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. ఘన్‌పూర్‌లో 10న నిర్వహించే ధర్నాపోస్టర్లను నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు పి.సుదర్శన్ రెడ్డి, ఎం.శ్రీనివాసులు, పి.సురేందర్ రెడ్డి, యాతం రమేశ్, అమీర్, ఫాతిమారాణి, కొంరెల్లి, సిరాజుద్దీన్, రామకృష్ణ మాట్లాడారు. లక్షా 20 వేల మంది ఉపాధ్యాయులు, ఉద్యోగులు సీపీఎస్ వల్ల ఆందోళన పడుతున్నారన్నారు. సీపీఎస్ రద్దు కోసం ఎంతో కాలంగా ఉద్యోగ సంఘాలు పోరాడుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సీపీఎస్‌ను రద్దు చేయాలన్నారు.

'నేటి ఉపాధ్యాయ సంఘాల ధర్నాను విజయవంతం చేయాలి'

జఫర్‌గడ్: సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్‌తో స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో నేడు నిర్వహించే ఉపాధ్యాయ సంఘాల ర్యాలీ, ధర్నాను జయప్రదం చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.

అనాథలకు దుస్తులు పంపిణీ చేసిన రాజారపు ప్రతాప్


వడ్డిచర్లలో విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేస్తున్న ప్రతాప్

లింగాలఘణపురం: మండలంలోని వడ్డిచర్లలో అనాథశ్రామంలోని 10 మంది విద్యార్థులతో పాటుగా చీటూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టీఆర్‌ఎస్ నాయకుడు, ఎస్సీఎస్టీ కమీషన్ మాజీ సభ్యుడు రాజారాపుప్రతాప్ మంగళవారం దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటిబాలలే రేపటిపౌరులని, విద్యార్థులను అన్నిరంగాల్లో ప్రోత్సహించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. ప్రతీ విద్యార్థి ఉన్నత చదువులు చదివి సమున్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అనంతరం చీటూరులో హరితహారంలో భాగంగా మొక్కలను నాటారు. కార్యక్రమంలో విజయ్‌పాల్, కవిత, వెంకట్‌రెడ్డి, కృష్ణమూర్తి, వీరస్వామి, వెంకన్న, ప్రవీణ్, ప్రసాద్, మల్లారెడ్డి, బోయిని సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తులకు చివరి తేదీ15

జఫర్‌గడ్: ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ ఆగస్టు 15 అని ఎంపీడీవో గొడిశాల రవీందర్‌గౌడ్ తెలిపారు. మంగళవారం ఆయన ఇక్కడ మాట్లాడుతూ మొత్తం మండలంలో 62 యూనిట్లు మంజూరైనట్లు ఆయన తెలిపారు. వీటిలో రూ. 1 లక్ష రూపాయాల యూనిట్లు 41, రూ. 2 లక్షల రూపాయాల యూనిట్లు 16, రూ. 5 లక్షల యూనిట్లు 3 మంజూరైనట్లు ఆయన తెలిపారు. అర్హులైన వారు 15వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మూడు సెట్ల దరఖాస్తులు, 3 కలర్‌పాస్ ఫొటోలతో ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలన్నారు. 15 నుంచి గ్రామసభలలో అర్హులైన వారిని ఎంపిక చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని షెడ్యూల్డ్‌కులాల నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

వైభవంగా బోనాల పండుగ


అమ్మవారికి బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

కొడకండ్ల: మండలకేంద్రంలో గ్రామస్థులు శ్రావణమంగళవారం ముత్యాలమ్మకు, కాలభైరవుడికి ఘనంగా బోనాలు సమర్పించారు. రంగురంగుల విద్యుత్ దీపాలతో వీధులన్నీ అలంకరించడంతో మండలకేంద్రం ప్రత్యేకశోభను సంతరించుకుంది. కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల విజయమ్మ, వార్డుమెంబర్లు, గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

జిల్లావ్యాప్తంగా ధర్నాలు నిర్వహించిన ఎమ్మార్పీఎస్ శ్రేణులు



లింగాలఘణపురం తహసీల్ ఎదుట ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

జనగామ టౌన్: ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌తో మంగళవారం జిల్లాలోని పలు మండలాల్లో తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు చేశారు. జిల్లాలోని జనగామ, రఘునాథపల్లి, లింగాలఘణపురంలో ధర్నాలు చేసి అధికారులకు మెమొరాండం అందించారు. జనగామ తహసీల్దార్ కార్యాలయం వద్ద నాయకులు గువ్వల రవి, ఇనుముల నర్సయ్యల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణపై సత్వర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ధర్నాలో బక్క మారయ్య, జోగు విజయ్, అనిల్, ఎల్లేష్, బక్క శ్రీను, మిద్దెపాక ఎల్లయ్య, గనిపాక మధు, శంకర్, శ్రీకాంత్, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి: ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని నిరసిస్తూ ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణమాదిగ నాయకత్వంలో 24 సంవత్సరాల నుంచి సుదీర్ఘపోరాటం చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని జూలై 20 నుంచి ఆగస్టు 7 వరకు ప్రజాస్వామ్యబద్ధంగా రిలే నిరహారదీక్షలు చేసినా పాలకపక్షాలు పట్టించుకోలేదని, తమ సమస్యలు పరిష్కారించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు డిప్యూటీ తహసీల్దార్ రాజేందర్‌కు వినతి పత్రం అందించారు. ప్రభుత్వాలు స్పదించకపోతే భవిష్యత్‌లో జరిగే పరిణామాలకు ప్రభుత్వ భాధ్యత వహించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొయ్యడ మల్లేష్, ఎమ్మార్పీస్ మండల ఇంచార్జీ కన్నారపు పరుశరాములు, మండల అధ్యక్షుడు జేరిపోతుల సుధాకర్, భిక్షపతి, కుమార్, రమేష్ పాల్గొన్నారు.

లింగాలఘణపురంలో..

లింగాలఘణపురం: ఎస్సీ వర్గీకరణ బిల్లును వెంటనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయాన్ని ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ముట్టడించారు. ఎన్నో ఏళ్లుగా వర్గీకరణ సాధనకోసం చేస్తున్న పోరాటాలను అనేక రూపాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ప్రభుత్వాలు స్పందించడం లేదని సంఘ మండల అధ్యక్షుడు సందెన రవీందర్ మాదిగ అన్నారు. కార్యక్రమంలో రాగల్లశ్రీహరి, గట్టగల్లశ్రీహరి, మహేందర్, ప్రశాంత్, అనిల్ తదితరులు పాల్గొని కార్యాలయ సిబ్బందికి మెమోరాండం అందజేశారు.

కొనసాగుతున్న హరితహారం

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టన హరితహారం కార్యక్రమాన్ని ప్రభుత్వ అధికారులు, నాయకులు, ప్రజలు విజయవంతంగా కొనసాగిస్తున్నారు. మంగళవారం పలు చోట్ల మొక్కలు నాటారు. అలాగే చెట్లకు రాఖీలు కట్టి వృక్షాబంధనం చేశారు.


బచ్చన్నపేట మండలం కొడవటూరులో మొక్కలు నాటుతున్న అధికారులు


చిలుపూర్ ప్రభుత్వోన్నత పాఠశాలలో మొక్కలకు రాఖీ కడుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సినీ, రాజకీయ, న్యాయ, ఉన్నత విద్యా రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి:(మే21-జూన్21): పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.భాగస్వామి గురించి ఆలోచిస్తారు. కొత్త పరిచయాలు లక్ష్య సాధనకు తోడ్పడతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిరకాల మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సన్నిహితుల స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొత్త ప్రాజెక్టులు ప్రారంభానికి అనుకూల సమయం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కదులుతున్న 'రేషన్' డొంక

ఇప్పటి వరకు 15లారీల బియ్యం తరలింపు

అధికారుల తనిఖీలతో వెలుగులోకి 'కొత్త' నిజాలు

తొర్రూరు ఎంఎల్ఎస్ పాయింట్‌లో రెండోరోజూ కొనసాగిన తనిఖీలు



తొర్రూరు సివిల్ సప్లయీ గోదాంలో బియ్యం నిల్వలను పరిశీలిస్తున్న ఓఎస్‌డీ రాజేశం

తొర్రూరు(మహబూబాబాద్ జిల్లా) : తీగలాగితే రేషన్ దందా డొంక కదులుతోంది. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు ఎంఎల్ఎస్ పాయింట్ కేంద్రంగా జరిగిన రేషన్ దందాలో తోడిన కొద్దీ అక్రమాలు బయటపడుతున్నాయి. అంతా కలసికట్టుగా వ్యవహారం సాగించినట్లు తెలుస్తోంది. పంపకాల్లో తేడా రావడంతోనే పంపిణీ బియ్యం తరలుతున్నాయంటూ అందులో కొంతమంది పోలీసులకు సమాచారం అందించినట్లు తెలుస్తోంది. ఈఘటనపై రాష్ట్ర సివిల్ సప్లయీ టాస్క్‌ఫోర్స్ అధికారులు తొర్రూరు డివిజన్ కేంద్రం లో మంగళవారం రెండోరోజూ సివిల్ సప్లయీ గోదాంలో తనిఖీలు నిర్వహించారు.

ఈసందర్భంగా రాష్ట్ర సివిల్ సప్లయీ టాస్క్‌ఫోర్స్ ఓఎస్‌డీ బి.రాజేశం మాట్లాడుతూ మండలంలోని మాటేడు గ్రామంలో ఎస్.కృష్ణ పేరుతో మార్చి నెలలో సోమేశ్వర ట్రేడర్స్ రిజిస్ట్రేషన్ చేయించినట్లు తెలిపారు. ట్రేడ్ లైసెన్స్ పొందిన అతను బిల్లులు, వే బిల్లులు పొందిఇప్పటి వరకు 15లారీల బియ్యం ఇతర రాష్ట్రాలకు తరలించినట్లుగా ప్రాథమికంగా అంచనాకు రావడం జరిగిందన్నారు. మొత్తంగా 33,500 క్వింటాళ్లు విక్రయించినట్లుగా సమాచారం ఉందన్నారు. పూర్తిస్థాయిలో అవినీతిపై విచారణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం లారీని పోలీస్‌స్టేషన్ నుంచి ఎంఎల్ఎస్ పాయింట్‌కు తీసుకువచ్చి బియ్యాన్ని మళ్లీ గోదాంలో భద్రపరిచారు. కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ అధికారులు ఎం.వి. పద్మానాభరెడ్డి, ఎల్.లక్ష్మారెడ్డి, ఎస్.లక్ష్మణ్‌రావు, సివిల్ సప్లయీ డీటీ నారాయణరెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రస్తుత సమావేశాల్లోనే

వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

రేపు అర్బన్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి

ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మల్లేష్ మాదిగ

వడ్డేపల్లి(హన్మకొండ): ప్రస్తుతం జరుగుతున్న వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కొయ్యడ మల్లేష్ మాదిగ డిమాండ్ చేశారు. మంగళవారం హన్మకొండ ఎన్జీవోస్ కాలనీలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు పుట్ట రవి మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదింపజేసేందుకు ఎమ్మెల్యేలు, ఎంపీలతో కలిసి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు 10న వరంగల్ ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అర్బన్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నామని కార్యకర్తలు, నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. బచ్చలికూర వెంకటేశ్వర్లు, కిలికపోగు వెంకటేశ్వర్లు, కల్లెపల్లి ప్రణయ్, ఆరెపల్లి పవన్, దామెర కరుణ, కొండేటి సారంగపాణి, మంద రాజు, జన్ను రవి, చంద్రమౌళి, గోవింద్ మొగిలి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కొయ్యడ మల్లేష్ మాదిగ

అశ్వక దళం ఏర్పాటుతో కమిషనరేట్ స్థాయి పెంపు

అభివృద్ధి పనులను పరిశీలించిన వరంగల్ సీపీ సుధీర్‌బాబు



అశ్వకదళం అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న సీపీ సుధీర్‌బాబు

ఖిలావరంగల్: అశ్వకదళం (గుర్రపుశాల) అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలను పాటించి, పనులను వేగవంతం చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ జి.సుధీర్‌బాబు అన్నారు. మంగళవారం ఖిలావరంగల్ కోటలో జరుగుతున్న అశ్వకశాల పనులను ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ స్థాయిని పెంచే విధంగా అశ్వకదళాన్ని (గుర్రపుశాల)ను అభివృద్ధి చేస్తానన్నారు. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిదిలో పది అశ్వక దళాన్ని నూతనంగా ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఈ విభాగాన్ని పోలీస్ కమిషనరేట్‌కు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అలాగే వరంగల్‌తోపాటు, ఖిలావరంగల్ టూరిజాన్ని పెంపొందించే విధంగా నగరంలో ప్రత్యేక కార్యక్రమాల్లో అశ్వకదళాన్ని వినియోగిస్తామన్నారు. మూడు నెలల క్రితం పోలీస్ అదనపు డీజీపీ అంజన్‌కుమార్, కలెక్టర్ అమ్రపాలి చేతుల మీదుగా అశ్వకదళం పనులను ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో మిల్స్‌కాలనీ, ఇంతెజార్‌గంజ్ సీఐలు పుప్పాల తిరుమల్, రవికుమార్ పాల్గొన్నారు.

కాకతీయ కట్టడాలపై పుస్తక రచన

కేంద్ర పురావస్తుశాఖ తెలంగాణ సూపరింటెండెంట్ మిలన్‌కుమార్ చౌళి, అమెరికా ప్రొఫెసర్ ఫిలిప్

ఖిలావరంగల్ కోటలో కట్టడాలు, శిల్పాల పరిశీలన



మధ్యకోటలోని కాకతీయుల కట్టడాలను తిలకిస్తున్న కేంద్ర పురావస్తు శాఖ తెలంగాణ సూపరింటెండెంట్ మిలన్‌కుమార్, అమెరికా ప్రొఫెసర్ ఫిలిప్ బి వ్యాగనర్

ఖిలావరంగల్: కాకతీయుల కట్టడాలు, చరిత్రపై పుస్తకాన్ని రచించడానికి అమెరికా బోస్టన్‌లోని వెగ్గిన్ యూనివర్సిటీ పురావస్తు ప్రొఫెసర్ ఫిలిప్ బి వ్యాగనర్, కేంద్ర పురావస్తు శాఖ తెలంగాణ సూపరింటెండెంట్ మిలన్ కుమార్ చౌళి మంగళవారం మధ్యకోటలోని కాకతీయుల కాలంనాటి కట్టడాలు, శిల్పసంపదను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఫిలిప్ బి వ్యాగనర్ మాట్లాడుతూ నల్లసేనపు రాతిపై కాకతీయుల కాలంలో నిర్మించిన కట్టడాలు, దేవాలయాలు, నిర్మాణాలు వేయిసంవత్సరాలుగా చెక్కు చెదరకుండా ఉన్నాయన్నారు. వారి కాలంలో చరిత్రకు సంబంధించిన విషయాలపై పుస్తకాన్ని రాయడానికి తాను వరంగల్‌కు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రపురావస్తు శాఖ తెలంగాణ సూపరింటెండెంట్ మిలన్‌కుమార్ చౌళి మాట్లాడుతూ పురాతన కాలం నాటి కట్టడాలు, నిర్మాణాలను పరిరక్షించి ముందుతరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం వారు మధ్యకోటలోని శిల్పాల ఆవరణ, కీర్తితోరణాలు, కొండ మసీదు, ఖుష్‌మహల్, గుండుచెరువు, స్వయంభూ దేవాలయం, ఏకశిలగుట్ట, సత్తుబండ, నేలశంభునిగుడి, రాతి,మట్టి కోటలను తిలకించారు.

కార్యక్రమంలో కేంద్ర పురావస్తు శాఖ సీఏ ఎం.మల్లేశం, ఆర్కియాలజీ రిటైర్డ్ సూపరింటెండెంట్ డైరెక్టర్ రంగాచార్యులు, మాజీ డిప్యూటీ మేయర్ కక్కె సారయ్య, గైడ్ డి.రవి యాదవ్,సురేందర్‌కుమార్, గంగాధర్, అరవింద్, ఖిలా ఇన్‌చార్జి శ్రీకాంత్ పాల్గొన్నారు.

చేనేత కార్మికుల హక్కుల సాధనకు ఐక్య పోరాటాలు

తెలంగాణ చేనేత కార్మిక సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు

ఎస్ఆర్ఆర్ తోట మోడల్ చేనేత సహకార సంఘంలో జాతీయ చేనేత వారోత్సవాలు



సమావేశంలో మాట్లాడుతున్న వెంకట్రాములు

